

# మనం

తూర్పు, పశ్చిమ, కృష్ణాజిల్లాలు

శుక్రవారం 20 సెప్టెంబర్ 2024

4 పేజీలు






## దుర్గగుడిలో..

# భక్తులకు అవమానం



**విజయవాడ, సెప్టెంబర్ 19, మనం న్యూస్ :** ఆ ఇన్స్పెక్టర్ కూర్చున్న ప్రదేశంలో ఇంతవరకు ఏ అధికారి గాని, ఈవో గాని, అర్చకులు గాని ఇంతవరకు అక్కడ కూర్చున్న దాఖలాలు లేవు ఎందుకు అనగా అక్కడ భక్తులు అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని వచ్చి కూర్చునే పవిత్రమైన ప్రదేశం. ఆ ఇన్స్పెక్టర్ కూర్చున్న తీరు చూసి భక్తులు మేము అమ్మ వారి ఆశీర్వాదం కోసం వచ్చినట్టు లేదు ఆయన కాళ్ల దగ్గర కూర్చున్నట్టు ఉంది అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సదరు ఇన్స్పెక్టర్ పైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నా భక్తులు. ఖడ్గమాల పూజకు వచ్చిన భక్తులు ఆ పూజకు సంబంధించిన సందేహాలను ఆ ఇన్స్పెక్టర్ను అడగటానికి వచ్చిన భక్తులకు ఆ ప్రదేశంలో ఇన్స్పెక్టర్ కనబడక పోవడంతో బయటికి వచ్చి ఆయన ఉన్న ప్రదేశానికి వచ్చి ఆ సందేహాలను అడగగా కనీసం భక్తులకు మర్యాద పూర్వకంగా లేచి సమాధానం చెప్పకుండా కూర్చోనే సమాధానమివ్వడంతో దుర్గ గుడికి వచ్చే భక్తులకు గుడి సిబ్బంది ఇదేనా ఇచ్చే మర్యాద అంటూ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుడిలో ఈ ఇన్స్పెక్టర్ చేసే పని తీరు మీద మనం ప్రతినిధి వీడియో ఫోటోలతో ఈవో రామారావుకి పంపినా గాని చర్యలు శూన్యం. ఎన్ని చేసినా ఆ ఇన్స్పెక్టర్ పై చర్యలు ఉండవు. గర్భగుడిలో వీడియో చిత్రీకరణలో చర్యలు శూన్యం. దుర్గగుడిలో ఆలయ ఇన్స్పెక్టర్ తీరు వివాదాస్పదంగా ఉన్నప్పటికీ ఆలయ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆలయంలో ఖడ్గమాల పూజ జరుగుతుండగా ఆలయంతో తనకేమి పనిలేదు అన్నట్టుగా బయట కుర్చీ వేసుకుని తాపీగా కూర్చుని ఉన్న ఇన్స్పెక్టర్ను పలువురు భక్తులు చూసి మీరే ఈవో లాగా ఖాళీగా కూర్చున్నారు ఏమిటి అని ప్రశ్నించగా అవును నేనే ఈవోను అంటూ వ్యంగ్యంగా సమాధానం ఇచ్చిన సదరు ఇన్స్పెక్టర్ పై ఆలయ ఈవో కానీ దేవాలయ శాఖ అధికారులు కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ విషయం పైన ఆలయ ఈవోకు సమాచారం ఇచ్చినా గాని ఈవో రామారావు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. గతంలో కూడా ఇదే ఇన్స్పెక్టర్ గర్భగుడిలో ఓ భక్తుడు మొబైల్ ఫోన్తో అమ్మవారి మూలవిరాట్ను చిత్రీకరించుతుండగా అక్కడే విధులు నిర్వహిస్తున్నది కూడా ఈ ఇన్స్పెక్టరే. ఈ వీడియో చిత్రీకరించిన వ్యక్తుల పైన ఈవో రామారావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కానీ ఈ ఇన్స్పెక్టర్ విషయంలో ఆలయ ఈవో ఇతగాడి పైన మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇంకా గతాన్ని పరిశీలిస్తే స్టేట్ ఆడిట్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం ఆలయంలో అమ్మవారి చీరల్లో 74 లక్షల రూపాయల వరకు భారీ అవినీతి జరిగిందని ఆరోపణలు ఎదుర్కొని ఆ ఘటనలో సస్పెండ్ కూడా అయ్యారు. ఇన్ని చేసినా కూడా ఇతడి పైన ఎటువంటి చర్యలు (మిగతా 2లో..

**దుర్గగుడిలో తెల్లవారుజామున నాలుగు గంటలకు ఖడ్గమాల పూజ ఉంటుంది. ఈ పూజకి వచ్చిన భక్తులకు ఎలాంటి ఆటంకాలు ఇబ్బందులు కలగకుండా చూసుకునే బాధ్యత గుడి ఇన్స్పెక్టర్ దే అయితే ఈ ఇన్స్పెక్టర్ తీరు మాత్రం దానికి భిన్నంగా ఉంది. ఇన్స్పెక్టర్ ఉండాల్సిన ప్రదేశం ఆశీర్వాదం ఇచ్చే దగ్గర. కానీ ఆయన అక్కడి నుంచి బయటికి వచ్చి ఆవరణలో కూర్చి వేసుకొని కూర్చొని బాధ్యతా రాహిత్యంగా నడుచుకుంటున్నారు.**



## పర్యావరణ హిత వాతావరణాన్ని నెలకొల్పేందుకు

# ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం, సెప్టెంబర్ 19, మనం బ్యూరో :** గురువారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం విష్ణు కాలేజీ నుండి స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సైకిల్ ర్యాలీలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు. తొలుత సైకిల్ ర్యాలీని భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు జెండా ఊపి ప్రారంభించారు. సైకిల్ ర్యాలీ కార్యక్రమం విష్ణు కాలేజీ మెయిన్ గేట్ నుండి బివి రాజు సర్కిల్ వరకు ప్లకార్డులు చేత పట్టుకుని, పర్యావరణంపై స్లొగన్స్ ఇస్తూ ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకోగలుగుతామన్నారు. అప్పుడే సమాజం ఆర్థికంగా, ఆరోగ్యపరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ముఖ్యంగా విద్యార్థులు సైకిల్ తొక్కడం అలవర్చుకోవాలని, చిన్న చిన్న దూరాలకు సైకిల్ పై వెళ్లడం చాలా మంచిదని ఈ సందర్భంగా హితవు పలికారు. వాయు కాలుష్యం నియంత్రణతో పాటు, ఆయిల్ వినియోగం కూడా చాలా తగ్గుతుందని స్పష్టం చేశారు. కొన్ని పాశ్చాత్య దేశాలలోని ప్రజలు ఎక్కువగా సైకిల్ పై ప్రయాణించడం జరుగుతుందని తెలిపారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడం సరైనది కాదని, మనం ఉన్న ప్రదేశంలో చెత్త వేసేందుకు అవకాశం లేనప్పుడు దానిని కింద పడవేయకుండా నిర్ణీత ప్రదేశంలో మాత్రమే పడవేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతకు మార్గదర్శకులుగా నిలవాలని, ఎవరికి వారు స్వచ్ఛందంగా ఆలోచన చేసినప్పుడే మార్పు తప్పకుండా వస్తుందని అన్నారు. జిల్లా ఎస్పీ ఆద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ విద్యార్థులు, యువత చిన్నతనం నుండే మంచి అలవాట్లు నేర్చుకోవాలని, తద్వారా ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోగలమన్నారు. సైకిల్ తొక్కడం వల్ల మంచి ఆరోగ్యం, శరీర సౌష్టవం చేకూరుతాయని, కనీసం రోజుకి అరగంట పాటు సైకిల్ తొక్కాలని (మిగతా 2లో..

**జిల్లా కలెక్టర్, ఉండి శాసనసభ్యులు సైకిల్ను చాలా వేగంగా పోటాపోటీగా నడపడం ఉత్సాహాన్ని ఇవ్వడంతో పాటు, ఆశ్చర్యాన్ని కలగజేసింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పర్యావరణహిత వాతావరణాన్ని నెలకొల్పే ఆలోచన కలగజేసేందుకే సైకిల్ ర్యాలీని చేపట్టడం జరిగిందన్నారు. సైకిల్ వాడడం వలన వాహనాల కాలుష్య నియంత్రణతో పాటు, వ్యక్తిగత దేహదారుడ్యానికి ఉపయోగపడుతుందన్నారు.**

## ఈనెల 22న

# జనసేనలో చేరుతా

### పవన్ కళ్యాణ్ కలిసిన అనంతరం ప్రకటించిన సామినేని ఉదయభాను



**జగ్గయ్య పేట సెప్టెంబర్ 19 మనం న్యూస్ :** ఈనెల 22వ తేదీన తాను జనసేన పార్టీలో చేరుతున్నట్లు మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ప్రకటించారు. గురువారం మధ్యాహ్నం విజయవాడలో జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ని కలిసిన అనంతరం సామినేని మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి విధానాలు నచ్చకే తానుపార్టీ మారుతున్నట్లు తెలిపారు. 2011లో జగన్మోహన్ రెడ్డి పార్టీ పెట్టినప్పుడు తాను పార్టీలో చేరానని 13 సంవత్సరాలుగా పార్టీ ఉన్నతికి తన వంతు కృషి చేశానని అన్నారు. తన రాజకీయఎదుగుదలకు అవకాశాలు వచ్చినా జగన్మోహన్ రెడ్డి సహకరించలేదని అన్నారు. అదే పార్టీలో కొనసాగితే ప్రజలకు ఉపయోగపడలేమని నియోజకవర్గ అభివృద్ధి చేయలేమని జనసేన పార్టీలో చేరేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. జనసేన పార్టీలో చేరేందుకు ఏ హామీలను కోరలేదని శుక్రవారం (మిగతా 2లో..

**జగ్గయ్య పేట నియోజకవర్గ అభివృద్ధికి తాను చేసిన వాగ్దానాలను అమలు చేసేలా సహకరించాలని ఎన్నోమార్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లిన సహకరిం చలేదని అన్నారు. పార్టీ వోటమికి చెందినక కూడా జగన్మోహన్ రెడ్డి కార్యకర్తల పట్టా నేతల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 2011లో తాను పార్టీలో చేరానని జిల్లా అధ్యక్షునిగా, మూడుసార్లు శాసనసభ్యునిగా పార్టీకి సేవ చేశానని అన్నారు.**



# పాలకొల్లు ఎంపీడీవో కార్యాలయం నుండి రూ.59,300/-లు వరద బాధితులకు విరాళం

**భీమవరం, సెప్టెంబర్19, మనం బ్యూరో :** గురువారం స్థాని కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని కలిసి పాలకొల్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంఘాని వెంకటేశ్వరరావు రూ.59,300/- లు వరద బాధితుల విరాళం నిమిత్తం డి.డిని ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది మొత్తం ఈ విరాళాన్ని సేకరించి అందజేయడం జరిగింది. డి.డి అందజేసిన వారిలో పాలకొల్లు ఎంపీడీవో సంఘాని వెంకటేశ్వరరావు, జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి డాక్టర్ కే సి హెచ్ అప్పారావు ఉన్నారు.

## దుర్గగుడిలో భక్తులకు అవమానం

(మొదటిపేజీ తరువాయి)

తీసుకోకపోవడం పట్ల భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ ఈవోకు ఈ ఇన్స్పెక్టర్ ద్వారా భారీగా ముడుపులు అంది ఉంటాయని అనుమానాలను భక్తులు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఇన్స్పెక్టర్ కి గతంలో విజయవాడకు చెందిన వైసిపి నేత అండదండలు ఉన్నట్టు తెలుస్తుంది. అలాగే మాజీ ఈవో అండదండలు కూడా పూర్తి స్థాయిలో ఉన్నట్టు తెలుస్తుంది. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే దుర్గ గుడిలో జరుగుతున్న పలు అక్రమాల పైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

## పర్యావరణ హిత వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా తెలిపారు. చెత్తను వేసేముందు ఒక్క క్షణం ఆలోచన చేయాలని, పరిసరాల్లో డస్ట్ బిన్ లేనప్పుడు వాటిని జేబులో గాని, మహిళలు పర్సులో గాని పెట్టుకుని డస్ట్ బిన్ వున్న ప్రాంతంలో మాత్రమే వేయాలని సూచించారు. భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకు ఎవరికి వారు బాధ్యత వహించాలన్నారు. మన ఆలోచనలో మార్పు రావాలని రోడ్లపై చెత్త, ఉమ్మి వేయరాదన్నారు. ఆరో గ్యంగా ఉండాలంటే పరిశుభ్రంగా ఉండాలన్నారు. పరిశుభ్రమైన పచ్చని భీమవరం ఏర్పాటుకు మీ అందరి తోడ్పాటు ఎంతో అవసరం అన్నారు. ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ కనీసం రోజుకి 20 నిమిషాలు సైక్లింగ్ చేస్తే ఎంతో మంచిదని, పర్యావరణానికి కూడా హితం చేకూరుతుందన్నారు. అన్ని షాపుల వద్ద చెత్త వేసేందుకు డబ్బాలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈరోజు మనం ఐ లవ్ భీమవరం వాల్ వద్ద నుండి మాట్లాడుతున్నామని, దానిలో ఐ లవ్ భీమవరం అనే మాటను ప్రతి ఒక్కరు గుర్తుంచుకుని స్వచ్ఛతకు ప్రాధాన్యతను ఇవ్వాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సైకిల్ ర్యాలీ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ వి.భీమారావు, స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నోడల్ అధికారి మరియు జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి బి.వి.నాగేశ్వరరావు, భీమవరం డిఎస్పి ఆర్.జి జై సూర్య, విష్ణు కాలేజ్ ప్రిన్సిపాల్ ఐ. అర్. కృష్ణంరాజు, డైరెక్టర్ పి.శ్రీనివాసరాజు, డీఈవో జి.నాగమణి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ గణపతి రావు, భీమవరం తహసిల్దార్ అర్.రాంబాబు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 22న జనసేనలో చేరుతా

(మొదటిపేజీ తరువాయి)

జగ్గయ్యపేటలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి తన అభిప్రాయాలను తెలియజేసి సమావేశంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తానని తనతో పాటు కలసి వచ్చే వారితో కలసి జనసేన పార్టీలో చేరుతానని ప్రకటించారు. జగ్గయ్యపేటలో తెలుగుదేశం శాసనసభ్యులు ఉన్నారు కదా వారితో ఎలా సఖ్యత అన్న ప్రశ్నకు కూటమి ఆశయాలకు అనుగుణంగా వ్యవహరిస్తామని ఎవరితోనూ ఎలాంటి వివాదాలు లేవని కూటమి ఆశయాలకు తగ్గట్లు వ్యవహరిస్తామని వివాదం లేకుండా ప్రజాసేవ లక్ష్యంగా పనిచేస్తానని సామినేని అన్నారు.

## గూంజ్ ఫౌండేషన్ వరద బాధితులకు సహాయార్థం కిట్ల పంపిణీ



**మైలవరం, సెప్టెంబర్ 19 మనం న్యూస్ :** స్థానిక శాంతినగర్ లోని ఆర్సీఎమ్ విచారణ దేవాలయ ప్రాంగణంలో మైలవరం విచారణ పరిధిలో 16 సంఘాలు వరద బాధిత ప్రజలను చేరపిలిచి ప్రతి ఒక్క కుటుంబానికి ఒక్కొక్క కిట్టు చొప్పున అత్యవసర వస్తువుల కిట్ల రూపంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్సీఎమ్ విచారణ గురువు ఫాదర్ అనిల్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ వరదల వల్ల నష్టపోయిన వారికి సహాయం చేయడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. అలాగే ఏసు క్రీస్తు ప్రభువు వారు బైబిల్ లో “నీ వలే నీ పొరుగు వారిని ప్రేమించు” అలాగే “ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టు” అని తెలిపారని సువార్త సేవ మాత్రమే కాదు, తోటి మనిషి ఆపదలో ఉన్నప్పుడు క్రియాశీలక సేవ చేస్తే దేవుడు సంతోషిస్తాడన్నారు. ఈ విధముగా కెతోలిక్ మిషనరీ సంఘాలు విపత్తుల సమస్యల్లో వెంటనే స్పందించి ముందుకు వచ్చి సహాయం చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కేథలిక్ విజయవాడ బిషప్ సోషల్ సర్వీస్ సెంటర్ (గూంజ్) డైరెక్టర్ సునీల్ రాజు ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సోషల్ సర్వీస్ సెంటర్ గుణదల డైరెక్టర్ తోటా సునీల్ రాజు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు జరిగి ప్రజలకు నష్టం జరిగినప్పుడు మతం, ప్రాంతంతో సంబంధం లేకుండా సకలం కోల్పోయిన వారికి తక్షణ సహాయం అందించుటయే లక్ష్యమని చెప్పారు.

అలాగే ఈ సహాయపు కిట్లను స్పాన్సర్ చేసిన గూంజ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ నుండి వచ్చిన కోఆర్డినేటర్స్ మాట్లాడుతూ ఈ కిట్లు ఇలా ఇస్తున్నామంటే ఇందులో ఎంతోమంది శ్రమ దాగి ఉందని, వీటిని ఉచితంగా వస్తున్నాయని భావించకుండా విలువగా భావించి ఉపయోగించుకోవాలని అలాగే ఉచితంగా వచ్చిందని కాకుండా ఈ కిట్లు పొందిన ప్రతివారు మీ మీ పరిసరాలలో స్వచ్ఛంద శ్రమదానం చేయాలని అప్పుడే ఈ సంస్థ ఉద్దేశం నెరవేరుతుందని తెలిపారు. కిట్ల రూపంలో పంపిణీ చేసిన వస్తువుల వివరాలు సన్న బియ్యం 10 కేజీలు, కందిపప్పు నాలుగు కేజీలు, సెనగలు మూడు కేజీలు, ప్రోటీన్ విటమిన్స్ పౌడర్లు రెండు, దుప్పటి, దిండు, చేతి సంచులు నాలుగు, తాడు ఇలాగు 10 రకాల వస్తువులను పంచారు. ఈ విధముగా 1200 కుటుంబాలకు పంచడం జరిగిందని స్థానిక ఫాదర్ అనిల్ ఫ్రాన్సిస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపదేశకులు, సంఘ పెద్దలు, ఫాదర్ తంబి, 16 సంఘాల ప్రజలు, క్రైస్తవేతరులు వందలాదిగా పాల్గొన్నారు.

## వరదలతో దెబ్బతిన్న బుధవాడలో మహిళలకు చీరల పంపిణీ

### ఏపీ ఎన్జీవో మహిళా విభాగం ఆధ్వర్యంలో చీరల పంపిణీ



**జగ్గయ్యపేట సెప్టెంబర్ 19 మనం న్యూస్ :** ఇటీవల వచ్చిన వరదలు కారణంగా బూదవాడ గ్రామంలో ఇబ్బంది పడుతున్న పేద మహిళలకు జగ్గయ్యపేట %జుఆ. శ్రీస్త్రం%. సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో చీరలను పంపిణి చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి బొల్లేపల్లి.ఉషారాణి, వనజాక్షి సారథ్యం వహించగా, జగ్గయ్యపేట ఉపాధ్యాయమిత్ర సేవా సమితి తనవంతు బాధ్యతగా వారికి సహకారం అందించింది. జగ్గయ్యపేట %జుఆ. శ్రీస్త్రం% యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు, వెంకట్రావు, బాబూరావు, పశ్చిమ కృష్ణ సంఘ ఉపాధ్యక్షులు రాటకొండ.శ్రీను, కంచికచర్ల యూనిట్ అధ్యక్షులు శివారెడ్డి సహాయ సహకారాలతో చీరలు పంపిణి చేపట్టారు. ఈ కార్యక్రమంలో నేలవెల్లి.రమేష్ బాబు, కుప్పాల.శ్రీను.రాఘవాచారి, విజయ్ వర్ధన్, నిర్మల, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## మెగా ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు

**మైలవరం, సెప్టెంబర్ 19 మనం న్యూస్ :** స్థానిక పట్టణంలోని ఎస్.వి కళ్యాణమండపంలో గురిజాల లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కోడూరు మనోజ్ కుమార్ (కన్నా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ప్రారంభించారు. మెడ్ స్టార్ హాస్పిటల్స్ (చైతన్య కార్డియాక్ సెంటర్) వారిచే వైద్య శిబిరం నిర్వహించారు. గుండెకు సంబంధించిన ఇసిజి, 2డి ఎకో, కార్డియాలజి కన్సల్టేషన్, న్యూరాలజి కన్సల్టేషన్ పరీక్షలు ఉచితముగా నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ప్రముఖ గుండె వైద్య నిపుణులు బి.విజయ చైతన్య, తదితరులు సేవలను అందించారు.మైలవరం ప్రముఖులు, ఎస్.వి.ఎన్ లయన్ నివృతరావు, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల), తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ వైద్య శిబిరం నిర్వాహకులు గురిజాల లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కోడూరు మనోజ్ కుమార్ (కన్నా)ని ప్రత్యేకంగా అభినందించారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.



## అన్నదేవరపేటలో భారీ అన్న సంతర్పణ





**తాళ్లపూడి, 19 సెప్టెంబర్ (మనం న్యూస్) :** తాళ్లపూడి లోని అన్నదేవరపేట గ్రామంలో శ్రీ లక్ష్మీ గణపతి వినాయక ఉత్సవ కమిటీ అద్వర్యంలో నిర్వచించిన వినాయక ఉత్సవాలు గురువారం నాటి భారీ అన్నసంతర్పణతో ముగిసాయి. ఈ సందర్భంగా వినాయక లడ్డూలుకు జరిగిన వేలం పాటలో మొదట 11 కేజీల లడ్డూను చాగల్లు నుండి వచ్చిన టీడీపీ యువత రూ.16 వేల రూపాయలుకు చేజిక్కించుకోగా, రెండవ 6కేజీల లడ్డూ తాళ్లపూడి మండలం తాడిపూడికి చెందిన నామ నరేంద్ర 11వేల 500రూ.కి చేజిక్కించు కున్నారు. గురువారం భారీగా జరిగిన అన్న సంతర్పణకు చుట్టుపక్కల నుండి నాలుగు వేల మంది హాజరయ్యారని అంచనా.

## పాల ఉత్పత్తి దారులకు ఆదర్శంగా నిలిచిన కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 19 మనం న్యూస్ :** పాల ఫ్యాక్టరీ విజయవాడ లో సర్వ సభ్య సమావేశము జరిగింది. ఈ సందర్భంగా పాడి రైతులకు మరియు సేల్స్ ఏజెంట్స్ కు వివిధ కేటగిరిలలో బహుమతులు ప్రధానం చేశారు., సమితికి అధిక పాలు సరఫరా చేసిన పాల ఉత్పత్తిదారుల కేటగిరిలో ఛైర్మన్ చలసాని ఆంజనేయులు తృతీయ బహుమతిని అందుకొని సమితి పాల ఉత్పత్తిదారులకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా పాలక వర్గ సభ్యులు, సమితి అధికారులు మరియు సంఘ అధ్యక్షులు ఛైర్మన్ చలసానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## జెఎంజె కాలేజి విద్యార్థినికి సైకిల్ అందించిన మానవత సేవా సంస్థ



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 19 మనం న్యూస్ :** మానవతా హనుమాన్ జంక్షన్ కార్యాలయంలో గురువారం బాపులపాడు ఎంజి నగర్‌కు చెందిన అక్కపల్లి సీతంనాయుడు కుమార్తె ఇందు జె ఎం జె మహిళా కాలేజీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతుంది. విద్యార్థినికి కాలేజీకి వెళ్లి రావటానికి ఇబ్బందీ పడటంతో మానవత 5,500 రూపాయలు విలువగల సైకిల్ అందించారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు, ప్రెసిడెంట్ గూడపాటి జయరామ చంద్రరావు, వేగిరెడ్డి సూర్యనారాయణ, జన్యావుల వెంకట సత్యనారాయణ, నారగాని కొండలరావు, బాణాల నరసింహారావు, కొట్నాని రామచంద్ర రావు, కూరెళ్ళ సుబ్బాచారి, చెక్కా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## లెర్నెట్ స్కిల్స్ వారి సహకారంతో ఇండస్ట్రియల్ విజిట్..

**మైలవరం, సెప్టెంబర్ 19 మనం న్యూస్ :** ఒకేషనల్ కోర్సు లో భాగంగా లెర్నట్ స్కిల్స్ సహకారంతో ఎంబిఎం జడ్ పి హెచ్ ప్లస్ పాఠశాలకు చెందిన 9,10 వ తరగతి మరియు ఇంటర్మీడియెట్ విద్యార్ధులు ఎల్‌బిఆర్‌సి ఇంజినీరింగ్ కళాశాల (మైలవరం) ఎలక్ట్రానిక్ పరిశోధన శాలను సందర్శించారు. వృతివిధ్య అభ్యసిస్తున్న విద్యార్దులు. ఆదునిక టెక్నాలజీ పనితీరు గురించి కళాశాల తదితర ఉపాధ్యాయు లు విద్యార్దులు కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యంబిఎంజడ్ పిహెచ్ ప్లస్ ప్రధాన ఉపాధ్యారాలు పి లక్ష్మి, శరత్, సూరిబాబు, గోపాలం, కల్యాణి, తిరుమల ఒకేషనల్ ట్రైనర్స్ పాల్గొన్నారు.



# జడ్పీ మాజీ చైర్మన్ శేషుబాబుపై సస్పెన్షన్ వేటు



**పాలకొల్లు, సెప్టెంబర్ 19, మనం ప్రతినిధి :** వైసీపీ నేత మాజీ జెడ్పీ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ, మాజీ టీటీడీ సభ్యులు మేకా శేషుబాబు పై వైసిపి సస్పెన్షన్ వేటు వేసింది. ఈ మేరకు ఆ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల కాలంలో వైసీపీ ఒక వర్గంతో సమావేశం నిర్వహించడం, వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి, జయంతులు ఒక వర్గంతో నిర్వహించడంతో పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు కు పాల్పడుతున్నారని ఆరోపణలు మరో వర్గం అధిష్టానం కు చేసినట్లు సమాచారం. దీంతో శేషుబాబుపై సస్పెన్షన్ వేటు పడినట్లు తెలిసింది. కాగా వైఎస్ఆర్ సీపీకి ఎంతగానో సేవలు అందించానని అయినప్పటికీ తనను సస్పెండ్ చేసినట్లు సోషల్ మీడియాలో చూడడం తప్ప తనకు ఎవరూ ఫోన్ చేయలేదని తెలిపారు. ఎన్నికల ఖర్చు కోసం ఆ వ్యక్తి కి వచ్చిన డబ్బులు సరిగ్గా పంపిణీ చేయకుండా, పార్టీ నాయకులు కార్యకర్తలు ఫోన్లు తీయకపోవడం వల్లే పార్టీ ఓడిపోయిందని శేషుబాబు ఆరోపించారు.

# కాట్రేనికోన మాజీ సర్పంచ్ మృతి



**కాట్రేనికోన, సెప్టెంబర్ 19 మనం న్యూస్ :** కాట్రేనికోన గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మోకా చక్రధర్ రావు మృతి చెందారు. ఈయనకు నలుగురు అబ్బాయిలు, ఒక అమ్మాయి. సుమారు 11 సంవత్సరాల పాటు కాట్రేనికోన సర్పంచ్ గా పనిచేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. ఈయన మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు

# గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు




**మైలవరం, సెప్టెంబర్ 19 మనం న్యూస్ :** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మైలవరం పరిధిలో స్థానిక గ్రామంలో పోషకా హార మహోత్సవాలలో భాగంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించడమైంది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిడిపిఓ కే పుష్పలత మాట్లాడుతూ వెయ్యి రోజులు సంరక్షణ గురించి అనగా గర్భిణీ, బాలింతలకు రక్తహీనతకు గురికాకుండా తీసుకోవలసిన పౌష్టికాహారం, చిరుధాన్యాలు, ఆకుకూరలు, గ్రుడ్డు, పాలు సక్రమముగా ప్రతిరోజూ తీసుకోవాలని తెలియజేశారు. సెక్టార్ సూపర్వైజర్ ఎస్ కె గౌస్య వేగం మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు గర్భం దాల్చిన దగ్గర నుండి బిడ్డకు జన్మనిచ్చే వరకు తీసుకోవలసిన జాగ్రత్తలు తల్లులకు అవగాహన కలిగించడం జరిగింది. సూపర్వైజర్ ఏ శ్రీలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని, సమయానికి తగిన ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేశారు. తల్లులకు వంటల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేయమైనది. ఎంల్ హెచ్పి భార్గవి మాట్లాడుతూ గర్భిణీ, బాలింతలు ఆరోగ్య పరీక్షలు, పౌష్టికాహారం పై అవగాహన కలిగించుకోవాలని ఫుడ్ స్టాల్ లు పెట్టడమైనది, టాటా ట్రస్ట్ శిరీష (ఏరియా కోఆర్డినేటర్) పోషక్ షఖి, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీ క్లబ్ వారి చవితి పురస్కారాలు



**కాట్రేనికోన, సెప్టెంబర్ 19 మనం న్యూస్ :** కాట్రేనికోన మండలం కాట్రేని కోన పంచాయతీ మావుల్లమ్మ గుడి సమీపంలో ఫ్రెండ్లీ క్లబ్ వ్యవస్థాపకుడు ఆకొండి నాగ రవీంద్ర జోగయ్య శాస్త్రి స్వగృహంలో నిమజ్జనం అనంతరం చవితి కార్యక్రమాలు విజయవంతం చేసిన సభ్యులకు వినాయక చవితి పురస్కారములు అందజేయడం జరిగింది. లక్కీ డీప్ ద్వారా విజేతలకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గ్రంధి నానాజీ, గౌ.అధ్యక్షులు తాత పూడి లక్ష్మీ నారాయణ మూర్తి, ఆకొండి ఉమామహేష్ శర్మ,కిరణ్,శ్రీకాంత్, ఆణివిళ్ళ ఫణికాంత్, ఎన్. వేంకటేశ్వర రావు, సుంకర శ్రీను,పవిత్ర, బుజ్జి, చల్లా గోపీ,అఖిల్, ఎమ్.శ్రీను, కర్రి వర్మ, గోపాల్, హనుమాన్, కే.భగవాన్, మట్టా శ్రీనివాస్, నరేంద్ర తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించండి - ముప్పాళ్ళ గ్రామ ఎన్డీఏ నాయకుల వినతి




**నందిగామ,** డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరించమని స్థానిక శాసనసభ్యులకు వినతిపత్రం అందజేసిన ముప్పాళ్ళ గ్రామ ఎన్డీఏ కూటమి నాయకులు ఈ సెప్టెంబర్ నెలలో ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతం అయిన ముప్పాళ్ళ గ్రామంలోని హరిజనవాడలో పూర్తిగా డ్రైనేజీ వ్యవస్థ దెబ్బ తినడం వల్ల అక్కడ స్థానిక నివాస ఇల్లు పూర్తిగా మునిగిపోయాయి. డ్రైనేజీ వ్యవస్థ లోపం వల్ల తరచూ గ్రామ ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు.మళ్లీ తిరిగి ఈ డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరించమని స్థానిక నందిగామ శాసన సభ్యురాలు అయిన తంగిరాల సౌమ్య కి మరియు ముప్పాళ్ళ గ్రామపంచాయతీ కార్యదర్శి సాయిరాం కి వినతిపత్రం అందజేసిన ముప్పాళ్ళ గ్రామ ఎన్డీఏ కుటమి నాయకులు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి




**- డాక్టర్ వట్టూరి రమేష్**

**పాలకొల్లు, సెప్టెంబర్ 19, మనం ప్రతినిధి :** సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. అని డాక్టర్ వట్టూరి రమేష్ అన్నారు. పాలకొల్లు లైన్స్ క్లబ్ నందు పాలకొల్లు పట్టణ వైద్యులు వట్టూరి రమేష్, ఎండి పిజిడిఐడి జనరల్ మరియు షుగర్ వ్యాధి నిపుణులు, శ్రీ తిరుమల హాస్పిటల్ లాకు దిగువ విజయలక్ష్మి హాస్పిటల్ నందు షుగర్ వ్యాధి మరియు సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు. నిర్వహించారు. పాలకొల్లు పట్టణ పిఎంపి ఆర్.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు షుగర్ వ్యాధి లక్షణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు సీజనల్ వ్యాధులైన డెంగు మలేరియా టైఫాయిడ్ మొదలగు వ్యాధులపై డాక్టరు రమేష్ అవగాహన సదస్సు నిర్వహించినారు.ఈ సదస్సు నందు పిఎంపి ఆర్.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చందర్ రావు సెక్రటరీ శేషగిరి ట్రెజరర్ మల్లికార్జున రావు జాయింట్ సెక్రెటరీ రత్నం రాజు, పిఎంపి ఆర్.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ రూరల్ ప్రెసిడెంట్ బి.టి రాజు, సెక్రటరీ జయరాజు, యాతం రమేశ్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను
- జనసేనలో చేరికపై సామినేనిస్పష్టత ఇస్తారని కార్యకర్తల్లో ఉత్కంఠత



**జగ్గయ్యపేట సెప్టెంబర్ 19 మనం న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు పట్టణంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సభ్యులు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను హాజరవుతా రని ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు సర్పంచులు జడ్పిటిసిలు ఎంపీటీసీలు సొసైటీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అభిమానులు సమావేశంలో పాల్గొనాలని కోరారు. కాగా గత కొద్దిరోజులుగా సామినేని ఉదయభాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరతారని ప్రచారం సోషల్ మీడియాలో విస్తృతంగా జరుగు తోంది. దీనికి తోడు ఆయన గురువారం మధ్యాహ్నం పవన్ కళ్యాణ్ ని కలవడంతో సామినేని పార్టీ మార్పు ఖాయమనే స్పష్టమైన సంకేతాలు ఇచ్చినట్లు అయింది. శుక్రవారం నాటి కార్యకర్తల సమావేశంలో సామినేని తాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎందుకు విడాల్సిన పరిస్థితిలు జనసేనలో చేరేందుకు దారి తీసిన పరిస్థితుల్లో వివరిస్తారని అలానే జనసేనలో ఎప్పుడు చేరేది ప్రకటిస్తారని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.

# శ్రీధర గ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరం

- సీజనల్ వ్యాధులతో బాధపడుతున్న వారికి మేలు
- మారుమూల గ్రామాల సంక్షేమ కోసం అజీమ్ ప్రయాస



**కుక్కునూరు సెప్టెంబర్ 19 మనం న్యూస్ :** మెగావైద్య శిబిరం ప్రోగ్రాం చైర్మన్ అజీమ్ స్వస్థలం శ్రీధర గ్రామం కావడంతో సొంత ప్రజల ప్రేమానురాగాలు ఎల్లప్పుడూ ఉండాలని తెలంగాణలో నివసిస్తున్న అజీమ్ అక్కడి రోటరీ క్లబ్ ఆధ్వ ర్యంలో ప్రముఖ వైద్యులతో నిర్వహించాలని మండల ప్రజ లకు తమ వంతుగా సేవ చేయాలని తలచిన వెంటనే క్యాంపు మొదలెట్టడం హర్షం వక్తం చేశారు. భద్రాచలం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన వైద్యులచే జ22-9-2024 ఆదివారం ఉదయం 9 గంటల నుండి 2 గంటల వరకు మెగా ఉచిత వైద్య శిబిరము ఏర్పాటు చేసారు. భద్రాచలం పట్టణంలో అనుభవం కల డాక్టర్లచే పరీక్షలు నిర్వహించి ఉచితంగా మం దులు ఇవ్వబడును. ఈ శిబిరంలో వైద్యులు డా.కే సోమయ్య, డా.ఎం రామకృష్ణ, డా.శ్రీకాంత్ రెడ్డి, పిల్లల వైద్యులు డా.జి శివరామకృష్ణ, పంటి వైద్యులు డా.పి.అజిత్ రెడ్డి, డా.కే హేమంత్, ఎముకల వైద్యులు డా.జి భరణి, కంటి వైద్యులు డా.వి సంతోష్, కంటి వైద్యులు డా.అక్కినేని లోకేష్, డా.కోటి రెడ్డి, మహిళా వైద్యులు డా.డీవీకే అలీనా, డా.సుప్రియ తది తరులు పాల్గొని వివిధ పరీక్షలు నిర్వహించనున్నారు. కావున ఈ అవకాశాన్ని కుక్కునూరు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని ప్రోగ్రాం చైర్మన్ రోటరీ షేక్ అజీమ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# పెరికీడులో ఘనంగా కవలలు రియాన్షిక రిత్సిక జన్మదిన వేడుకలు

ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్




**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 19 మనం న్యూస్ :** బాపులపాడు మండలం పెరికీడు గ్రామంలో కవల పిల్లలు రియాన్షిక, రిత్సిక జన్మదిన వేడుకకు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గురువారం హాజరైయ్యారు. గ్రామానికి చెందిన ఎంపీటీసీ మాజీ సభ్యురాలు ప్రత్తిపాటి ప్రమిలారాణి మనుమరాళ్ళు మొదటి పుట్టినరోజు వేడుక ఘనంగా జరిగింది. ఆమె కుమార్తె భావనరాణి, అల్లుడు అనూప్ దంపతులకు జన్మించిన కవలలు రియాన్షిక, రిత్సికల మొదటి పుట్టినరోజు వేడుకలు అతిథులు, కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుతో పాటు పలువురు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు హాజరై రియాన్షిక, రిత్సికలకు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శింగవరపు దుర్గా ప్రసాద్, పల్లపోతు జాన్ ప్రకాష్, బండారు సత్యన్నారాయణ, తెర్లి వేంకటేశ్వరరావు, పి.సురేష్, సత్యన్నారాయణ రాజు, కొత్తూరు రేఖ, తుల్లిమిల్లి ఝాన్సీ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దారవి గూడెంలో ఘనంగా పోషకాహార మహోత్సవాలు




**కుక్కునూరు, సెప్టెంబర్ 14 మనం న్యూస్ :** మండలంలో పోషకాహారం లోపం అవగాహణపై పెద్దారవి గూడెంలో గురువారం నాడు ఐసి డి ఎస్ ప్రాజెక్ట్ సూపర్ వైజర్ వివన్ రుక్మిణీ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి సూపర్ వైజర్ రుక్మిణీ మాట్లాడుతూ పోషకాహారంతో గర్భిణీ కిశోర బాలిక బాలింత వారి సమగ్రాభివృద్ధి మరియు గర్భిణీ బాలింతలో కిశోర బాలికల్లోరక్తహీనత నివారించడానికి ఐరన్ తో కూడిన ఆహారం తీసుకోవాలని తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారం ఏవిధంగా తయారు చేసుకోవాలో తెలియజేశారు. పౌష్టికాహారం ఇస్తే పిల్లల ఆరోగ్య కరమైన ఎదుగుదల ఉంటుందని అంతేకాకుండా అనేమియా అనే రక్త హీనత జబ్బులకు లోనుకాకుండా పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు సీమంతాలు వేడుకగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసి డి ఎస్ ప్రాజెక్ట్ సూపర్ వైజర్ రుక్మిణి, సిడిపివో లక్ష్మి కుమారి, గ్రామ సర్పంచ్ వెంక టమ్మ, ఈఓ పిఆర్డి నరసింహ రావు, ఏఇ వీరాస్వామి, టీడీపీ నాయకులు సుబ్బారావు శర్మ, జనసేన వార్డు మెంబెర్ గాడిద వెంకటేశ్వర్లు అంగన్వాడీ కార్యకర్తలు, ఏ ఎన్ ఎమ్, ఆశ కార్యకర్తలు తల్లులు, కిశోర బాలింతలు, గ్రామస్థులు కిశోర బాలికలు పాల్గొన్నారు.

# శ్లోక స్కూల్ నందు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం




**కుక్కునూరు సెప్టెంబర్ 19, మనం న్యూస్ :** స్వచ్ఛతా హీ సేవా 2024 కార్యక్రమంలో భాగంగా కుక్కునూరు మండలంలో శ్లోక స్కూల్ నందు ఎంపీడీవో ఆధ్వర్యం లో స్కూల్ పిల్లలందరితో కలిసి ఈ కార్యక్రమమును నిర్వహించారు. ముందుగా కుక్కునూరు ఎంపీడీవో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం గురించి పిల్లలకు వివరించారు. ఇంటి నందు గాని, స్కూల్లో గాని, ప్రభుత్వ వైద్యశాలలో గాని, రోడ్లపై గాని పరిశుభ్రంగా ఉంచా లని తెలిజేశారు. తర్వాత ఆ స్కూల్ కరస్పాండెంట్ మాదినేని శ్రీనివాసరావు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం గురించి పిల్లలందరికీ చాలా చక్కగా వివరించడం జరి గింది. తర్వాత స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్య క్రమంలో స్కూలు కరస్పాండెంట్స్ మాదినేని శ్రీనివాస రావు, పిచ్చుక మనోజ్, కుక్కునూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నాగు, కుక్కునూరు ఉప సర్పంచ్ పిచ్చుక రాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ, కుక్కునూరు మండలం ఎంపీ డీవో నరసింహారావు, ఆర్డబ్ల్యూఏఈ వీరస్వామి, కుక్కు నూరు పంచాయతీ సెక్రెటరీ మోహన్, పంచాయతీ సిబ్బంది, స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాబ్లెమ్ సాల్వింగ్ యూసింగ్ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ “పై వర్క్ షాప్




**మైలవరం సెప్టెంబర్ 19 మనం న్యూస్ :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి కాలేజీ అఫ్ ఇంజనీరింగ్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు (సిఎస్ఐ) ఎల్‌బిఆర్‌సి ఈ స్టూడెంట్ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో “ప్రాబ్లెమ్ సాల్వింగ్ యూసింగ్ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ “అనే అంశం పై రెండు వారాల పాటు వర్క్ షాప్‌ను నిర్వహించుచున్నారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ డి, శిరీష ( ఎస్ ఎఫ్ ఎస్ )సొల్యూషన్స్ రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా డి, శిరీష మాట్లాడుతూ ప్రోగ్రామింగ్ భాషలు, ఆత్మవిశ్వాసంతో కూడిన సమస్య పరిష్కారం కోసం శక్తివంతమైన సాధనాలుగా మారాయి. ఈ వర్క్‌షాప్‌లో, ప్రోగ్రామింగ్ భాషలు మనకు ఎలా ఉపయోగపడతాయో, మరియు ఎలా మన పరిసరాల్లోని సవాళ్ళను అధిగమించడానికి అవి తోడ్పడతాయో తెలుసుకుందాం అని పేర్కొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన రియల్-వర్డ్ ప్రాజెక్ట్స్ ద్వారా నాణ్యతను, తగినంత పరిజ్ఞానం మరియు ప్రాక్టికల్ నైపుణ్యాలు తో వర్క్‌షాప్ నుంచి బయటకు రావడమే మా లక్ష్యం అని చెప్పారు. డీన్ అకడమిక్ ఎం.శ్రీనివాసరావు, డీన్ ఇండస్ట్రీ %ఇ% రిలేషన్స్. వి.సూర్యనారాయణ, ఐటి విభగాధిపతి బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సంక్లిష్టమైన సమస్యను చిన్న చిన్న భాగాలుగా విభజించడం, ప్రాథమిక ఆల్గోరిథమ్స్ (సోర్టింగ్, సెర్చింగ్, రికర్షన్), పజిల్స్ మరియు లాజిక్ గేమ్స్ ద్వారా మీ మేధోశక్తిని పెంపొందించడం, కోడ్ ఛాలెంజెస్ ప్రయత్నించడం, మీ కోడ్‌లో సమస్యలను గుర్తించడానికి డీబగ్గింగ్ అనేది ఎంతో ముఖ్యమైనది అని చెప్పారు. సిఎస్ఐఎల్ బిఆర్‌సి ఈ స్టూడెంట్ బ్రాంచ్ ఇన్ ఛార్జ్ .నాగాంజనేయులు మాట్లాడుతూ సాధన చేసి, నిరంతరం అభ్యాసం ద్వారా మీ మేధోశక్తిని పెంపొందించడం తరచుగా కోడింగ్ గ్రూపుల్లో చేరడం లేదా హాకథాన్‌లలో పాల్గొనడం పై దృష్టి పెట్టాలి అని చెప్పారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్స్‌గా రవితేజ, పవిత్ర మరియు లక్ష్మి దేవి తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా వకృత్వ పోటీల నిర్వహణ



**గాంధీనగర్, సెప్టెంబర్ 19 మనం న్యూస్ :** భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా దిశ విద్యార్థి సంఘం, నవజవాన్ భారత్ సభ ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు శ్రీనివాస రావు ఓ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 28న భారత యువతలో అణచజాలని స్ఫూర్తి నింపిన షహీద్-ఎ-ఆజమ్ భగత్‌సింగ్ 117వ జయంతి సందర్భంగా భగత్‌సింగ్ దేశ యువతకు వదిలి వెళ్ళిన వారసత్వాన్ని, స్వాతంత్ర్య భారతదేశం గురించి ఆయన, తన సహచరులు చేసిన ఆలోచనలను మరొక్కసారి గుర్తు చేసుకోవడానికి దిశ విద్యార్థి సంఘం (దిశ), నవజవాన్ భారత్ సభ విజయవాడ నగరంలోని వివిధ స్కూళ్ళు, కాలేజీలు, హాస్టళ్ళలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించ తలపెట్టాయన్నారు. భారత ప్రజల నిజమైన స్వేచ్ఛ కోసం భగత్‌సింగ్, అతని సహచరులు అసాధారణమైన ధైర్య సాహసాలు ప్రదర్శించారని, తమ జీవితాలను సైతం త్యాగం చేశారన్నారు. వారు చేసిన ఆలోచనలు నేడు మన సమాజాన్ని పీడిస్తున్న సామాజిక అసమానతలు, అవినీతి, దోపిడీ వంటి అనేక సమస్యలకు పరిష్కారాలు వెతికేందుకు దారి చూపుతాయన్నారు. భారత యువతలో నిద్రాణమై ఉన్న అసమాన సృజనాత్మక శక్తులు దేశంలోని మెజారిటీ ప్రజల విముక్తికి తోడ్పడగలవన్నది వారి ప్రగాఢ విశ్వాసమన్నారు. భగత్‌సింగ్, అతని సహచరుల ఆలోచనల శక్తిని గుర్తించి, వారి విశ్వాసాన్ని నిజం చేయడానికి సాధ్యమైనంత కృషి చేయాలనే ఉద్దేశంతో దిశ, ఎన్బిఎస్ ఈ పోటీలను నిర్వహిస్తున్నాయన్నారు. ప్రజల జీవితాలను దుర్భరంగా మారుస్తున్న సామాజిక సమస్యల పట్ల విద్యార్థులు, యువతకి అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. నగరంలోని వివిధ స్కూళ్ళు, కాలేజీలు, హాస్టళ్ళలో జరిగే ఈ పోటీల ద్వారా భగత్‌సింగ్ ఆలోచనలు, నేటి సమాజంలో వాటి ఆవశ్యకత గురించి తెలుసుకునేందుకు, చర్చించేందుకు విద్యార్థులకు అవకాశం లభిస్తుందని చెప్పారు.

**వ్యాస రచన పోటీ అంశం: “భగత్‌సింగ్ త్యాగం:** భారతదేశంలో సామాజిక మార్పు, యువత పాత్ర” వక్తృత్వం పోటీ అంశం: “స్వాతంత్ర్యంపై భగత్‌సింగ్ ఆలోచనలు - నేటి పరిస్థితి” సెప్టెంబర్ 28, భగత్‌సింగ్ జయంతి నాడు బహుమతులు అందజేయబడతాయన్నారు. ఈ పోటీలలో పాల్గొనాలని, భగత్‌సింగ్ ఆశయాలకు అనుగుణంగా నేడు మన సమాజంలో ఉన్న సమస్యలకు దీర్ఘకాల పరిష్కారాలను కనుగొనేందుకు తమ సృజనాత్మకతను ఉపయోగించాలని విద్యార్థులను దిశ, ఎన్బీఎస్ విద్యార్థులను ఆహ్వానిస్తున్నాయని పేర్కొన్నారు. పోటీలలో పాల్గొనాలనుకునే విద్యార్థులు కింది లింక్ సాయంతో రిజిస్టర్ చేసుకోగలరు: https://forms.gle/SEmVgTLe7eQEMcts6 మరింత సమాచారం కోసం B శ్రీనివాస రావు(మొబైల్: 9493939226), అమూల్య (మొబైల్: 9133844458)లను సంప్రదించగలరు.

# భీమవరంలో బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ నూతన కార్యాలయం

BAJAJ | Allianz
General Insurance Co. Ltd.

**గాంధీనగర్ సెప్టెంబర్ 19 మనం న్యూస్ :** భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరంలో దాని కొత్త కార్యాలయాన్ని ప్రారంభించడాన్ని ప్రకటించింది. ఈ వ్యూహాత్మక విస్తరణ భారతదేశంలోని టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లో ఇన్సూరెన్స్ వ్యాప్తిని పెంచడం మరియు మన పౌరులకు ఆర్థిక స్థిరత్వాన్ని అందించడమే లక్ష్యంగా కలిగి ఉంది. బజాజ్ అలియంజ్ తన నైపుణ్యంతో భీమవరం ప్రజలకు వినూత్న ప్రోడక్టులు మరియు పరిష్కారాలను మరింత చేరువ చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆ సంస్థ ప్రాంతీయ ప్రతినిధి అమితేష్ ఆనంద్ చెప్పారు. వినియోగదారుల అవసరాలను అవాంతరాలు లేకుండా తీర్చడానికి టెక్నాలజీతో కూడిన విస్తృత శ్రేణి సేవలను కంపెనీ అందిస్తుందన్నారు. బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ దాని ఉనికిని మరింత బలోపేతం చేయడానికి, ఈ ప్రాంతంలో దాని కస్టమర్లకు సేవలు అందించడానికి ఈ కొత్త కార్యాలయం ఒక వ్యూహాత్మక హబ్‌గా ఉపయోగపడుతుందన్నారు. బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ నూతన కార్యాలయం పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని టౌన్ హాల్ రోడ్డు దరి మూడోవ అంతస్తు డోర్ నం-23-4-70/3లో ఏర్పాటు చేశామని. నగరంలోని ప్రజలు ఇన్సూరెన్స్ అవసరాలకు తమ కార్యాలయాన్ని పని వేళలో సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

## వద్దిపర్రు గ్రామంలో రెండవసారి ఉచితంగా పశువుల దాణా పంపిణీ



**పోడూరు సెప్టెంబర్ 19 మనం న్యూస్ :** వరద ముంపు ప్రాంతాల్లో పశువుల మేత కొరత ఏర్పడిన కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పశువులకు ఉచితముగా పశువుల దాన పంపిణీ కార్యక్రమం చేపట్టింది.కార్యక్రమంలో భాగంగా పోడూరు మండలం వద్దిపర్రు గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు అధ్యక్షతన, సర్పంచ్ వద్లపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పది టన్నుల సమీకృత దాణా( టిఎంఆర్) ను రెండవసారి పంపిణీ చేశారు.కాగా ప్రతి పశువుకు 25 కేజీలు దాణా బస్తా చొప్పున 400 మంది పాడి రైతులకు దాణా బస్తాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ విప్పర్తి శారదా చిట్టిబాబు, మాజీ జెడ్పిటిసి బొక్క నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ పెనుమత్స రామభద్ర రాజు, మాజీ ఎంపీటీసీ,టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు శీలం శ్రీనివాస్( వాసు), డి దొరబాబు, పి తులసిరావు, కె సత్యనారాయణ, టి దుర్గాప్రసాద్, కె లోహిదాస్, ఎం బుజ్జి, జి శ్రీరామ్, టిడిపి నాయకులు, మండల పశు వైద్యాధికారి డాక్టర్ మహేష్ కుమార్, విఎల్ఓ బి శ్రీనివాస్, వెటర్నరీ సిబ్బంది, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కందుల రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో జనసేన నేతలతో సమావేశమైన మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 19 మనం న్యూస్ :** త్వరలో జనసేన పార్టీలో చేరతారని విశ్రు త ప్రచారం జరుగుతున్న తరుణంలో మాజీ ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట మాజీ శాసనసభ్యులు సామినేని ఉదయభాను గురువారం విజయవాడలో జనసేన నాయకులతో సమావేశం అయ్యారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, విజయవాడ తూర్పు మరియు విజయవాడ పార్లమెంటు సమన్వయకర్త అమ్మిశెట్టి వాసును వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సామినేనికి జనసేన నేతలు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభానుతో విజయవాడకు చెందిన వివిధ డివిజన్ల కార్పొరేటర్లు మహాదేవ అప్పాజీ మారుపిల్ల రాజేష్ ఉమ్మడిశెట్టి బహదూర్ అట్లూరి పెదబాబు తదితరులు సామినేని ఉదయభానునుమర్యాదపూర్వకంగా కలిశారు.

## ప్రవచన కర్త రాధాకృష్ణకు సత్కారం



**తాళ్లపూడి, 19 సెప్టెంబర్ (మనం న్యూస్) :** తాళ్లపూడి మండలంలో ఆధ్యాత్మిక ప్రవచనాలిచ్చే వ్యక్తిగా పేరుపొందిన బ్రహ్మశ్రీ పరస రాధాకృష్ణను; గురువారం అన్నదేవర పేటలో ఘనంగా సత్కరించారు.శ్రీ లక్ష్మీ గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు రాధాకృష్ణ పురాణ ప్రవచనాలు చేసారు.ఆ కార్యక్రమానికి గ్రామస్తులనుంచి విశేష స్పందన వచ్చిందని కమిటీ సభ్యులు తెలిపారు. మూడు దశాబ్దాలుగా ఆధ్యాత్మిక సేవలు అందిస్తున్న రాధాకృష్ణ హిందూ ధర్మ పరిరక్షణకు చేస్తున్న కృషి ప్రశంసనీయమని వక్తలు పేర్కొన్నారు. పర్వదినాల్లో పూజలతో పాటు పురాణ ప్రవచనాలు కూడా ఏర్పాటు చేయడం ఉత్తమమని పురాణ ఉపన్యాసకులు పరస; రాధా కృష్ణ పేర్కొన్నారు.; పురాణ శ్రవణం ద్వారా వ్యక్తిత్వ వికాసం జరుగుతుందని రాధాకృష్ణ పేర్కొన్నారు. .ఉత్సవాల ముగింపు సందర్భంగా కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు.

## శేషుబాబు సస్పెన్షన్కు నిరసనగా ఫ్లెక్సీలు దగ్ధం





**పాలకొల్లు, సెప్టెంబర్ 19, మనం ప్రతినిధి :** మాజీ జడ్పీ చైర్మన్ మేకా శేషుబాబు ను వైసిపి అధిష్టానం సస్పెన్షన్ వే టు ను నిరసిస్తూ శేషు బాబు ఇంటి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వైసిపి ఫ్లెక్సీలు జండాలను శేషుబాబు, అనుచరులు, అభిమానులు కలిసి చించి వేసి వాటిని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా శేషుబాబు మాట్లాడుతూ సస్పెన్షన్ చేయవలసినది తనను కాదని పార్టీ ఓటమికి కారకుడైన ఇన్చార్జిగా వచ్చిన గుడాల గోపిని సస్పెండ్ చేయాలని అన్నారు. త్వరలోనే తన రాజకీయ భవిష్యత్తుని తన అభిమానులతో కలిపి వెల్లడిస్తానని తెలిపారు.

## కొటారి వెంకట్రావు ఆధ్వర్యంలో వరదబాధితులకు ఆర్థిక సహాయం



**తాళ్లపూడి, 19 సెప్టెంబర్ (మనం న్యూస్) :** కొవ్వూరు నియోజకవర్గం టీడీపీ ప్రముఖులు పెండ్యాల అచ్చిబాబు ఆదేశాల మేరకు విజయవాడ వరద బాధితుల కొరకు తాళ్లపూడి మండల; టీడీపీ సీనియర్ నాయకులు; కోటారు వెంకట్రావు అద్వర్యంలో; 1లక్ష 19 వేల రూపాయల ను; ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నల గడ్డ సుబ్బరాయ చౌదరి అద్వర్యం లో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కు అంద చేశారు.; తాళ్లపూడి మండల టీడీపీ అధ్యక్షులు నామన పరమేశ్వరరావు, అన్నదేవరపేట కు చెందిన రామాంజనేయులు, మైనం గంగరాజు, కోటారు యూత్ మండలం లోని పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు

## జెఎంజె కాలేజి విద్యార్థినికి సైకిల్ అందించిన మానవత సేవా సంస్థ




**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 19 మనం న్యూస్ :** మానవతా హనుమాన్ జంక్షన్ కార్యాలయంలో గురువారం బాపులపాడు ఎంజి నగర్ కు చెందిన అక్కపల్లి సీతంనాయుడు కుమార్తె ఇందు జె ఎం జె మహిళా కాలేజీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతుంది. విద్యార్థినికి కాలేజీకి వెళ్లి రావటానికి ఇబ్బందీ పడటంతో మానవత 5, 500 రూపాయలు విలువగల సైకిల్ అందించారు.

ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు, ప్రెసిడెంట్ గూడపాటి జయరామ చంద్రరావు , వేగిరెడ్డి సూర్యనారాయణ, జన్యావుల వెంకట సత్యనారాయణ, నారగాని కొండలరావు, బాణాల నరసింహారావు, కొట్నాని రామచంద్ర రావు, కూరెళ్ళ సుబ్బాచారి, చెక్కా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏలేరు వరద ముంపు నివారణకు తక్షణం చర్యలు చేపట్టండి

- నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని నీటిపారుదల శాఖ ప్రభుత్వ సలహాదారుడు ఎం వెంకటేశ్వరరావుని కలిసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.



**జగ్గంపేట/అమరావతి, సెప్టెంబర్ 19 మనం న్యూస్ :** అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని నీటిపారుదల శాఖ ప్రభుత్వ సలహాదారుడు ఎం వెంకటేశ్వరరావు నీ కలిసి ఏలేరు వరద ముంపు నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని వరదలు వచ్చిన తీరు ప్రజల ఇబ్బందుల డాక్యుమెంటరీని వారికి చూపించారు. ఇర్రిపాక నుండి ముక్కొల్లు వరకు ఏలేరు వరదలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని భారీగా ఆస్తి నష్టం పంట నష్టం జరుగుతుందని దీనికి రక్షణ చర్యలుగా చేపట్టాలని ముఖ్యంగా ముఖ్యంగా ప్రొటెక్షన్ వాల్స్ నిర్మించేందుకు నిధులు సమకూర్చి పనులు ప్రారంభించాలని కోరారు. ముఖ్యంగా మరిన్ని వరదలు వస్తున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని దీనిపై ప్రభుత్వం ఇరిగేషన్ శాఖ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కోరారు.

## ఐసిఐసిఐ ప్రూ సిగ్నేచర్ పెన్షన్ ప్రారంభం

**గాంధీనగర్ సెప్టెంబర్ 19 మనం న్యూస్ :** ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ తమ సరికొత్త పథకం ‘ఐసిఐసిఐ ప్రూ సిగ్నేచర్ పెన్షన్’ను ప్రారంభించింది, ఇది మార్కెట్ లింక్డ్ పెన్షన్ ప్రోడక్ట్‌ని వినియోగదారులకు ఖర్చు, పన్ను సమర్థవంతమైన రిటైర్‌మెంట్ ఫండ్‌ను నిర్మించడానికి వీలు కల్పిస్తుంది. రిటైర్‌మెంట్ ప్లానింగ్ అనేది కీలకమైన అంశం.. కస్టమర్‌లందరూ ఆర్థికంగా స్వతంత్రంగా ఉండేందుకు తప్పనిసరి.;ఈ ప్రత్యేకమైన పథకం;రిటైర్‌మెంట్ ప్లానింగ్‌లో చేరడం, ఆదాయాన్ని పెంచే దశలు రెండింటినీ సమర్థవంతంగా ప్రణాళిక చేసుకోవడానికి వినియోగదారులకు సహాయపడుతుంది.